

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.
– అడ్డగుట్ట, జనవరి 4



**శుభాకాంక్షలు:** సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మారావును తార్నాక డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సునీల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4



**అన్నదానం:** మోండా మార్కెట్ టకారబస్తీలోని పద్మారావు గౌడ్ నివాసం వద్ద గురువారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే తనయులు కిశోర్‌గౌడ్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్రగౌడ్ తదితరులు శబరికి వెళ్తున్న సందర్భంగా వారి నివాసం వద్ద పలువురికి పద్మారావుగౌడ్ అన్నదానం ఏర్పాటు చేశారు.
– సికింద్రాబాద్, జనవరి 4

## ఉద్యమకారులకు నగరంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం సాగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు హైదరాబాద్ నగరంలోనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఓయూ జేఏసీ చైర్మెన్ డాక్టర్ బండారు వీరబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యమ కేసులు నగరంలో ఉంటే మారుమూల ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వడం సరి కాదన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

## ‘ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలి’

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. వర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేశ్, ఓయూ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీకి రూ.వెయ్యి కోట్లు, ఇతర యూనివర్సిటీలకు ఒక్కో యూనివర్సిటీకి రూ.300 కోట్ల చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నూతన హాస్టళ్లు నిర్మించి, ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించాలన్నారు. వర్సిటీలలో ప్రవేశాలు పొందిన పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ఫెలోషిప్‌లు ఇవ్వాలని కోరారు. విశ్వవిద్యాలయ భూములు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పరిశోధనలను పెంచేందుకు ప్రతి వర్సిటీకి రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించి, వర్సిటీలలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు లెనిన్, ఉదయ్, భగత్ తదితరులు కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి

**బేగంపేట ట్రాఫిక్ శిక్షణ సంస్థ ఏసీపీ శంకర్‌రాజు • బైసన్‌పోల్ శిక్షణా మైదానంలో ఎన్‌సీసీ విద్యార్థులకు సూచనలు**

కంటోన్మెంట్/ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4 విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఏర్పరుచుకోవాలని బేగంపేట ట్రాఫిక్ శిక్షణ సంస్థ ఏసీపీ శంకర్‌రాజు తెలిపారు. బేగంపేట ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో గురువారం కంటోన్మెంట్‌లోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులకు బైసన్‌పోల్ శిక్షణా మైదానంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడుతూ.. బాలబాలికలు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారికి తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడుపవద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. అదే విధంగా సమాజంలో జరిగే నేరాల పట్ల పౌరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 350 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్‌ఐ ఆదిల్, కానిస్టేబుల్ సిద్దూతో పాటు కమాండెంట్ ఆనందకుమార్, డిప్యూటీ కమాండెంట్ తోమర్ మీను తదితరులు పాల్గొన్నారు.




బైడస్‌పోల్ శిక్షణా మైదానంలో ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బేగంపేట ట్రాఫిక్ శిక్షణా సంస్థ ఏసీపీ శంకర్‌రాజు

### ఆటోడ్రైవర్లకూ అవగాహన

ఆటోడ్రైవర్లందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు మెట్టుగూడలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు.



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు



**క్యాలెండర్ ఆవిష్కరణ:** ప్రముఖ సామాజిక కార్యకర్త, బీఆర్‌ఎస్ నాయకులు తేలుకుంట సతీష్ గుప్తా రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం కార్ఖానాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జి. లాస్యనందిత, బీఆర్‌ఎస్ నాయకురాలు నివేదిత తదితరులు కలిసి ఆవిష్కరించారు. –మారేడ్‌పల్లి, జనవరి 4:

## నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన శక్తి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: రాష్ట్రంలో నిబంధనలు పాటించకుండా చట్ట వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం శరత్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వందలాది కళాశాలలు నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టం వచ్చినట్లు నడిపిస్తున్నారని మండిపడ్డారు. ఫీజు నియంత్రణ చేస్తూ నిబంధనల ప్రకారమే కళాశాలలు నడిపేలా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై బోర్డు కార్యదర్శి సానుకూలంగా స్పందించారని చెప్పారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్,జనవరి4:డివిజన్ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు.డివిజన్ పరిధిలోని గొల్ల పుల్లయ్య లైన్‌లో జరుగుతున్న సీవరేజీ లైన్ పనులను పరిశీలించారు.అలాగే నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . అనంతరం స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



గొల్ల పుల్లయ్య లైన్‌లో సీవరేజీ లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు



### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజా పాలనలో భాగంగా పేద,మధ్య తరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందజేసేందుకు ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ ఇన్‌చార్జి వెన్నెల గద్దర్ అన్నారు.ఈ మేరకు గురువారం బొల్లారం డౌటన్ బజార్ లోని ప్రజా పాలన కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో బాల్‌రాజు,చిన్నా,నరేష్ యాదవ్ పాల్గొన్నారు. – బొల్లారం,జనవరి 4:



**శుభాకాంక్షలు:** నార్త్ జోన్ అదనపు డీసీపీ మధుసూదన్‌ను సికింద్రాబాద్‌లోని మారేడ్‌పల్లికి చెందిన ముదిరాజు సంఘం నాయకులు చంద్రశేఖర్ హరికాంత్ తదితరులు గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.–సికింద్రాబాద్,జనవరి4

### దత్తాత్రేయస్వామికి ప్రత్యేక పూజలు

ధనుర్మాసం పురస్కరించుకుని గురువారం నారాయణగూడలోని సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జె.హేమలత యాదవ్,బీఆర్‌ఎస్ నేత జె.బాబుయాదవ్,ఆలయం కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

